# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## కర్ణాటకలోనే కరెంటు ఇవ్వనోడు గిక్కడిస్తానంటే నమ్ముతామా..

కోటగిరి, నవంబర్ 28: కర్ణాటక ఎన్నికల్లో గిల్లనే రైతులకు కరెంటు ఇస్తామని మాయమాటలు, వట్టి ఝూటా మాటలు చెప్పి ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే అక్కడి రైతులకు కాంగ్రెసోళ్లు కరెంటు ఇస్త లేరు. మళ్ల ఇక్కడ తెలంగాణలో ఓట్ల కోసం కరెంటు ఇస్తామని లేనిపోని మాయమాటలు చెబు తున్నరు. అక్కడి రైతులే మాకు ఫోన్ చేసి చెప్పిండ్రు. కర్ణాటకలో కరెంటు ఇస్తలేరని.. మన కాడ రైతులు కూడా కాంగ్రెసోళ్లకు ఓట్లతోనే గట్టిగా బుద్ధి చెప్తరు. మా ఊర్ల అంతా కారుగుర్తుకు ఓటేస్తం. మళ్లీ కేసీఆర్ సారును సీఎం చేస్తం.

**- సిరిగిరి భూంగొండ, రైతు, ఎత్తొండ, కోటగిరి మండలం**

## మడి తడ్వాలంటే పడిగాపులె..



పెద్ద కొడప్గల్: మూడు గంటల కరెంట్‌తో పంటలు పండించలేం. కాంగ్రెస్ హయాంల మడి తడ్వడానికి పడిగాపులు కాసేటోళ్లం. రేవం త్‌రెడ్డి మూడు గంటల కరెంట్‌తో మూడు ఎకరాలు పారుతుంది అంటున్నడు. అసలు ఆయనకు ఎవుసం మీద అవగా హన ఉందా? రైతులు 3హెచ్‌పీ, 5హెచ్‌పీ మోటర్లను వాడుతున్నరు. కానీ 10 హెచ్‌పీ మోటర్లను రైతులు వాడాలంటే ట్రాన్స్‌ఫా ర్మర్లను మార్చాల్సి ఉంటుంది. 3హెచ్‌పీ, 5హెచ్‌పీ మోటర్లకే బోలెడు డబ్బులు అయితున్నయ్. 10హెచ్‌పీ మోటర్లను సన్న, చిన్నకారు రైతులు కొనాలంటే ఆర్థిక ఇబ్బందులు తప్పవు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతదో తెల్వక రాత్రింబవళ్లు ఎదురు చూసెటోళ్లం. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్‌కు రైతుల కష్టాలు తెలుసు. 24గంటల విద్యుత్ ఇవ్వడంతో పగటి పూటనే పంటలకు నీళ్ల పారిస్తున్నం. పొరపాటున కాంగ్రెస్ వస్తే 3గంటల కరెంట్ ఎప్పుడు ఇస్తరో అని ఎదురుచూ డలె. అంతేకాకుండా 24గంటల కరెంట్‌తో రెండు పంటలను పండించుకుంటున్నం. 3గం టలిస్తే యాసంగి పంటలు పండించుకోలేం. అందుకే మరోసారి కేసీఆర్ సీఎం కావాలె.

**- పుట్టల అంబయ్య, బేగంపూర్**



## కాంగ్రెస్ వద్దు.. కరెంటు కష్టాలు వద్దు

సీఎం కేసీఆర్ 24గంటలు మెరుగైన కరెంటు ఇస్తుంటే. ఓర్వలేక.. కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంటు ఇస్తామని, రైతులు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని అంటున్నరు. కాంగ్రెస్ పాలనలో రాత్రిపూట కరెంటుతో రైతులమంతా అనేక కష్టాలు పడ్డాం. కరెంటు కష్టాలు మళ్లీ రాకుండా ఉండా లంటే కాంగ్రెస్ పార్టీ రావొద్దు. అన్నదాత మనసెరిగిన సీఎం కేసీఆర్ సారు. హ్యాట్రిక్ సాధించిన తర్వాత బీఆర్ఎస్ పరి పాలనలో మరిన్ని పథకాలు అందిస్తారు. అందుకే బీఆర్ఎ స్‌ను గెలిపిస్తాం. ధరణిని తీసేస్తే రైతులంతా భూమి పంచా యితీలతో ఆగమాగమైతరు. ధరణితో రైతు భూమికి భద్రత ఏర్పడింది.

**- ఆర్.దిలీప్ పటేల్, రైతు, ఎత్తొండ, కోటగిరి మండలం**

# హస్తం వస్తే చస్తం..

- కాంగ్రెస్ పాలనలో కరెంటు కటకటతో ఇబ్బందులు పడ్డాం
- మూడు గంటల కరెంటుతో పంటలు ఎండి అప్పుల పాలైనం
- పట్వారీ వ్యవస్థతోనే ఆగమైనం



## ధరణి తీసేస్తే మళ్లీ దోపిడీ షురూ...

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముందు ధరణిని తీసేస్త రట..అదిగానీ జరిగితే మళ్లీ దళారీ రాజ్యం వస్తది. రికార్డుల్లో భూముల వివరాలను ఇష్టమొచ్చినట్టు నమోదు చేస్తారు. భూతగాదాలు ఎక్కువవుతాయి. ధరణి వచ్చినంక రైతులకు భరోసా కలిగింది. భూ రికార్డులు భద్రంగా ఉన్నాయి. రైతుబంధు వస్తు న్నది. పొరపాటున కూడా కాంగ్రెస్‌కు ఓటెయ్యం. రైతులకు గింతగనం మేలు చేసే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు.

**- పి.సాయిలు, రైతు, వల్లభాపూర్, కోటగిరి మండలం**



## ఉచిత విద్యుత్‌తో రెండు పంటలు..

చందూర్: ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కోసం చాలా ఇబ్బందులుపడ్డాం. తెలంగాణ వచ్చిన తర్వాత మిషన్ కాకతీయతో చెరువుల్లో నీటి నిల్వలతోపాటు భూగర్భ జలాలు పెరి గాయి. బోర్లలో నీరు 120 నుంచి 160 అడుగుల్లోనే ఉంది. వానకాలం, యాసం గిలో ప్రశాంతంగా పంటలు సాగు చేసుకుం టున్నం. కరెంట్ సమస్యనే లేదు. సీఎం కేసీఆర్ దయతో వ్యవసాయం పండుగలా మారింది. 3గంటల కరెంటుతో ఎకరం తడి పెట్టాలంటే కనీసం నాలుగు రోజులు పడు తుంది. కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకటి రోజులే.

**- రమావత్ వర్ధన్, రైతు, కారేగాం, చందూర్ మండలం**

## కేసీఆర్ ఉండగ మాకేం కాదు..

రైతుల కరెంటు మోటర్లకు కేంద్రం మీటర్లు పెడితేనే నిధులు ఇస్తామని, లేదంటే ఇవ్వమని చెప్పినా కేసీఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసింది. కేంద్రం నిధులు ఇవ్వకున్నా ఫర్వాలేదు. రైతులను మాత్రం ఇబ్బంది పెట్టబోమని కేసీఆర్ ఖరాకండిగా చెప్పి రైతులను ఆదుకున్నారు. అలాంటి వ్యక్తి ఉండగా మా రైతులకు ఏమవు తుంది. 24 గంటల విద్యుత్‌తో రైతులు ఉత్సా హంగా పంటలు సాగు చేసుకుంటున్నారు. కాంగ్రెసోళ్లు ఇస్తమంటున్న మూడు గంటల కరెంటు.. ఒక్కమడికైనా సరిపోతుందా? వ్యవ సాయం తెలియని వాళ్లు మాట్లాడితే ఇట్లనే ఉంటది. కాంగ్రెస్ పాలనలో రైతులకు చీకటి రోజులే. కేసీఆర్ వచ్చాకే రైతు రాజయ్యాడు.

**- చిక్లే వెంకట్‌రావు, రైతు, టాక్లీ, కోటగిరి మండలం**





## కరెంటు కష్టాలు పూర్తిగా తీరాయి..

కేసీఆర్ పాలనలో రైతులకు కరెంటు కష్టాలు పూర్తిగా తీరాయి. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారు. పంటలు చక్కగా పండుతున్నాయి. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్రభు త్వమే కొంటున్నది. కాంగ్రెస్ వస్తే మళ్లీ మాకు కష్టాలు తప్పవు. మూడు గంటల కరెంటుతో పంటలు ఎండిపో తాయి. నష్టాలు వచ్చి రైతులు మళ్లీ ఆత్మహత్యలు చేసు కోవడమే. కేసీఆర్ సారుకే ఓటు వేస్తాం. మళ్లీ ఆయనే రావాలి.

**- దివిటే తానాజీ, రైతు టాక్లీ, కోటగిరి మండలం**